క్లుప్తంగా

29న జాబ్ మేళా

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని డాన్‌బాస్కో అకాడమీలో ఈ నెల 29వ తేదీన మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు అకాడమి డైరెక్టర్, ఫాదర్ బాలశౌరిరెడ్డి, నల్లగొండ బిషప్ థమస్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో జెన్‌పాక్ట్, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు పేటీఎం, హెటిరో డ్రగ్స్, మెడ్‌ప్లస్, డీమార్ట్, జెస్టు డయల్, వరుణ్‌మోటార్స్‌తో పాటు ఇతర కంపెనీలు పాల్గొంటాయని పేర్కొన్నారు. పదో తరగతి నుంచి పీజీ వరకు ఆయా కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులను అర్హులని, ఇతర వివరాలకు 8186890929 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

శ్రీనివాసాచారికి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు

చండూరు, రామగిరి (నల్లగొండ) : లయన్స్ క్లబ్, విశ్వకర్మ విద్యా విభూషన్ జాతీయ పురస్కారాలకు చండూరు పట్టణానికి చెందిన ఇడికోజు శ్రీనివాసాచారి ఎంపికయ్యారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 31న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతిని పురస్కరించుకుని 100 మంది కవులకు సన్మానం చేయనున్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 21న సిద్దిపేటలో శ్రీవిరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ వారు అందించే ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ విద్యావిభూషణ్ జాతీయ పురస్కారానికి కూడా శ్రీనివాసాచారి ఎంపికయ్యారు. సాహిత్యానికి, కవిత్వానికి ఆయన చేసిన సేవలకుగాను జాతీయ పురస్కారాలకు ఎంపికయ్యారు.

వెంచర్‌దారులకు నోటీసు

నార్కట్‌పల్లి: అమ్మనబోలు గ్రామ పంచాయతీ పరిధిలో అనుమతి లేకుండా వెంచర్‌లో ప్లాటు విక్రయించడంతో వెంచర్ దారులకు నోటీసు జారీ చేసినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి అలెందర్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. నాలా కన్వర్షన్ చేసి చట్టవిరుద్ధంగా గజాల్లో అమ్ముతున్నట్లు తెలియడంతో వెంచర్‌దారులైన యంపల్ల సతీష్, పల్లి అనురుద్‌యాదవ్‌లకు నోటీసులు అందజేసినట్లు పేర్కొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చండూరు : వీధి కుక్కల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేషం సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం పశు సంవర్ధక శాఖ సమన్వయంతో వీధి కుక్కల నియంత్రణపై అవగాహన కార్యక్రమం, రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో వంటశాలను ఎంఈఓ సుధాకర్‌రెడ్డితో కమిషనర్ కలిసి పరిశీలించారు.

బాస్కెట్‌బాల్ జాతీయ జట్టుకు ఎంపిక


యశస్విని

నాంపల్లి: బాస్కెట్ బాల్ అండర్–14 జాతీయ జట్టుకు నాంపల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన శీలం యశస్విని ఎంపికయ్యారు. మంగళవారం హైదరాబాదులో జరిగిన పోటీల్లో యశస్వి పాల్గొని ప్రతిభ కనబరిచారు.

యూరియా కోసం ఇక్కట్లు

కేతేపల్లి: మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రంలో యూరియా కోసం అన్నదాతలు బారులు తీరారు. మంగళవారం కేంద్రానికి ఒక లారీ లోడు(440 బస్తాలు) వచ్చిందని సమాచారం తెలుసుకున్న రైతులు.. ఉదయం ఆరు గంటలకే కేంద్రం వద్దకు చేరుకుని లైన్‌లో నిలుచున్నారు. మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం పర్యవేక్షణలో పట్టాదారు పాసు పుస్తకం ఆధారంగా టోకెన్ పద్ధతిలో ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేశారు. ఎక్కువ మంది రైతులు ఉండడంతో చివరన ఉన్న రైతులకు యూరియా అందలేదు.

బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

కట్టంగూర్ : మండలంలో అధ్వానంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ బీజేపీ నాయకులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీటీ ఆల్‌బర్ట్ ఫ్రాంక్లిన్‌కు వినతి పత్రం అందజేశారు. బీజేపీ జిల్లా కార్యదర్శి పబ్బ వెంకన్న బీజేపీ మండల అధ్యక్షుడు నీలం నాగరాజు, భాస్కర్, రాజు పాల్గొన్నారు.

సాక్షి ఫొటోగ్రాఫర్‌కు మంత్రి సన్మానం


భజరంగ్‌ను సన్మానిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ టౌన్ : ఫొటోగ్రఫీ పోటీల్లో జాతీయ స్థాయిలో భజరంగ్ గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఇటీవల జాతీయ ఫొటోగ్రఫీ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన సాక్షి సీనియర్ ఫొటోగ్రాఫర్ కంది భజరంగ్ ప్రసాద్‌ను మంగళవారం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి మాట్లాడారు. మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు. అదేవిధంగా సుంకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భజరంగ్‌ను సన్మానించారు. ఫౌండేషన్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, అబ్బగోని రమేష్‌గౌడ్, గాదె వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణేశ్‌లతో పర్యావరణానికి మేలు

రామగిరి(నల్లగొండ): మట్టి గణేశుడి విగ్రహాలతో పర్యావరణానికి మేలు జరుగుతుందని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో క్రెడె బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సుమారు 2 వేల మట్టి గణేశ్ విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ కే శివరాం రెడ్డి, క్రెడె రాష్ట్ర కార్యదర్శి బండారు ప్రసాద్, క్రెడె అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, క్రెడె చైర్మన్ ఏచూరి భాస్కర్, ఎలక్ట్ ప్రెసిడెంట్ అమంచి రాజలింగం, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మనోహర్, కోశాధికారి దూదిపాల వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎదుళ్ల శ్రీధర్‌రెడ్డి, ఆవుల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వంగాల అనిల్‌రెడ్డి , కార్యదర్శులు రామరావు, పృథ్విరాజు, గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి యాదగిరి, కట్టా సంపత్ పాల్గొన్నారు.

చండూరు : పర్యావరణాన్ని కాపాడడానికి మట్టి విగ్రహాలనే వాడాలని మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేషం పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణ ప్రజలకు వేయి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

నకిరేకల్ : వినాయక చవితి సందర్భంగా నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిల్ స్టోర్ యజమాని బ్రహ్మదేవర వేణు సహకారంతో మంగళవారం వంద మందికి మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ చార్టర్ ప్రెసిండెంట్ కందాల పాపిరెడ్డి, జిల్లా చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, క్లబ్ ప్రతినిధులు బొల్లం కృష్ణమూర్తి, ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, అండెం వెంకన్న, ఉప్పల సంతోష్, వాసవి కపుల్ క్లబ్ అధ్యక్షుడు తేలుకుంట్ల రాజు పాల్గొన్నారు.


నల్లగొండ పట్టణంలో వినాయకుడి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో..

నకిరేకల్‌లో వాసవి, కపుల్స్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గజ్జల రామకృష్ణ, జోన్ చైర్మన్లు ఉప్పల వెంకటరమణ, దేవరశెట్టి సత్యనారాయణ, గుండా నరేందర్, గుండా గోపి, ఆయా క్లబ్‌ల అధ్యక్షులు తేలుకుంట్ల రాజు, కందగట్ల శ్వేత, ప్రతినిధు లత దితరులు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని పానగల్లు జెడ్పీహెచ్‌ఎస్‌లో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కె.భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

కనగల్: యూనివర్సల్ లెర్నర్స్ రిసోర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనగల్ ఎస్‌ఐ రాజీవ్‌రెడ్డి, కనగల్ చౌరస్తాలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పార్వతమ్మ, ఫౌండేషన్ చైర్మన్ బెల్లి జనార్దన్, ఉదావత్ లచ్చిరాం, బచ్చగోని కిరణ్, శిరీషా, మంజుల కిషన్, పోతులపాటి నాగమణి, ఆర్ వాణి, బచ్చగోని మనీషా, చిట్ల సైదులుగౌడ్, జగనాచారి, సిహెచ్ వేమన పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: మండల కేంద్రంలో ఎల్‌ఐసీ ఏజెంటు కందగట్ల శ్రీనివాస్, గరే వెంకన్న, చెర్వుగట్టులో శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయం ఆధ్వర్యంలో మంగళవారం ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. నార్కట్‌పల్లిలో పంపిణీ కార్యక్రమంలో ఎస్‌ఐ క్రాంతికుమార్, చెర్వుగట్టులో ఈఓ నవీన్‌కుమార్, పాల్వాయి భాస్కర్‌రావు, పసునూరి శ్రీనివాస్, ఇరుకుల భిక్షపతి, బండారు శ్రీనివాస్, రాంబాబు, దేవరశెట్టి నారాయణ, గట్టు అశోక్, పసునూరి చంద్రశేఖర్, శ్రీను, ఇరుకుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని గ్రామభారతిలో మట్టి వినాయక విగ్రహాన్ని నిర్వాహకులకు చింతపల్లి సీడీపీవో సక్కుబాయి అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ముమ్మడి యశోద, హైస్కూల్ హెచ్‌ఎం రూప్‌సింగ్, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లిలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ఎస్‌ఐ క్రాంతికుమార్


నకిరేకల్ : విగ్రహాలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు


పానగల్‌లో విగ్రహాలను పంపిణీ చేస్తున్న దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్

ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

- భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం, పెర్కకొండారం గ్రామాల్లో మంగళవారం వారు పర్యటించారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో సీఎస్ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల నుంచి రూ. 3 లక్షల వ్యయంతో ప్యూరిఫైడ్ వాటర్‌ప్లాంటు, పెర్కకొండారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు నూక కిరణ్‌కుమార్ కృషితో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్‌ప్లాంటును వారు ప్రారంభించారు. అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన కీస్టోన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో రూ.2 లక్షల విలువగల డెస్కుబెంచీలను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా వేదికలపై వారు మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ డీఎం హెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తాళ్లూరి మురళి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఎంఈఓ సైదులు, మండల వైద్యాధికారి సూర్యశిల్ప, ఏఎంసీ, పీఏసీఎస్ వైస్ చైర్మన్లు నరిగె నర్సింహ్మ, చామల మహేందర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, గంట్ల వేణుగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేశ్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఎర్ర చైతన్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవు


ఓపెన్ ఫోరంలో పాల్గొన్న అధికారులు

మునుగోడు: ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం చేస్తే సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తప్పవని అడిషనల్ డీఆర్‌డీఓ నవీన్ కుమార్ హెచ్చరించారు. మునుగోడు మండలంలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 30 వరకు రూ.6.90 కోట్లతో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులపై మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆవరణలో ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామాల్లో గుర్తించిన లోపాలను చదివి వినిపించారు. పలువురు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపట్టారని అడిషనల్ డీఆర్‌డీఓ నవీన్‌కుమార్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. చేసిన పని కంటే అదనంగా నిధులు ఖర్చుచేయగా.. ఆ నిధులను సంబంధిత సిబ్బంది నుంచి రికవరీ చేయాలని నవీన్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యుగేందర్ రెడ్డి, ఎంపీఓ మహ్మద్ అథర్ పర్వేజ్, జిల్లా విజిలెన్స్ అధికారి ఏం.ఏ ఘని, అంబుడ్స్‌మెన్ సురేందర్‌బాబు, ఏపీఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని భర్త ఇంటి ఎదుట ధర్నా

నల్లగొండ: త్రిపురారం మండలం బెజ్జికల్ గ్రామానికి చెందిన మహిళ మంగళవారం జిల్లా కేంద్రంలోని హనుమాన్‌నగర్ గల లకడాపురం సత్యనారాయణ ఇంటి ఎదుట ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా బాధితురాలు విలేకరులతో మాట్లాడుతూ,. నల్లగొండకు చెందిన లకడాపురం సత్యనారాయణ కుమారుడు మహేందర్‌తో తనకు ఆరు నెలల క్రితం వివాహం జరిగిందని తెలిపింది. వివాహం జరిగిన 3 నెలల నుంచి తన అత్త సైదమ్మ, ఆడబిడ్డ శ్రీలత, తన భర్త మహేందర్ తనను ఇబ్బందులకు గురిచేస్తూ కాపురానికి తీసుకెళ్లడం లేదన్నారు. ఈ విషయంపై త్రిపురారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారన్నారు. ఇరు కుటుంబాల సభ్యుల వాదనలు విన్న పెద్దమనుషులు.. వివాహ సమయంలో తాము ఇచ్చిన బంగారు ఆభరణాలు, వరకట్నం తిరిగి ఇవ్వాలని తీర్మానించారన్నారు. ఆభరణాలు ఇవ్వకుండా.. తనను కాపురానికి తీసుకెళ్లకుండా.. తన భర్త మహేందర్ తప్పించుకుని తిరుగుతున్నాడని తెలిపింది. ఉన్నతాధికారులు స్పందించి తన భర్త మహేందర్ అతడి కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.


ధర్నా చేస్తున్న మహిళ, కుటుంబ సభ్యులు

పాఠశాలల్లో మట్టి వినాయక విగ్రహాల తయారీ


వెలిమినేడులోని విజయవాణి పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలు

చిట్యాల: గ్రామ శివారులోని చెరువు మట్టిని తీసుకుని వచ్చి పదేళ్లుగా వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయుల సూచనలతో విద్యార్థులు మట్టి వినాయకుడి విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇలా తయారు చేసిన విగ్రహాలను విద్యార్థులు తమ ఇళ్లలోకి తీసుకెళ్లి వినాయక చవితి రోజు ప్రతిష్ఠించి పూజలు చేస్తూ వస్తున్నారు. మంగళవారం ఆ పాఠశాల ఆవరణలో మట్టి వినాయకుడి విగ్రహాలను విద్యార్థులు తయారు చేసి ఇళ్లలోకి తీసుకెళ్లారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వలిగొండ శంకర్, కరస్పాండెంట్ అర్రూరి రాజు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని వెలిమినేడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, గుండ్రాంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులు మంగళవారం మట్టి వినాయకుడి విగ్రహాలను తయారు చేశారు. పాఠశాల హెచ్‌ఎం పి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు వనజ, చంద్రకళ, సాజిదా సుల్తానా, అనూష పాల్గొన్నారు.

కుటుంబ ప్రయోజన పథకంపై ప్రచారం చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ : జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై మంగళవారం ఆమె ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, తహసీల్దార్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఆర్డీఓ వై.అశోక్‌రెడ్ పాల్గొన్నారు.

నకిరేకల్ : కేంద్ర ప్రభుత్వ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం(ఎన్‌ఎఫ్ బీఎస్) బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని నకిరేకల్ తహసీల్దార్ పి.యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పద్దెనిమిది సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలలోపు వారు అర్హులని తెలిపారు. 2017 ఏప్రిల్ 1వ తేదీ తరువాత కుటుంబంలో భర్త మరణిస్తే వారికి రూ.20 వేలు ఈ పథకం కింద జమ చేస్తామని వివరించారు. దరఖాస్తు ఫారంతోపాటు కులం, ఆదాయం, రేషన్‌కార్డు, నివాస, మరణ ధృవీకరణ పత్రం, బ్యాంక్ పాస్ బుక్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

మర్రిగూడ : జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని అర్హులు వినియోగించుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల మహిళా సంఘాల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వర్లు, సీసీలు భారతమ్మ, నర్సింహ, కిషన్, శ్రీశైలం, సిబ్బంది పాల్గొన్నారు.


మర్రిగూడ : మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

కనగల్: జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ బి పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

కట్టంగూర్ : జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హత కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

- కలెక్టర్ ఇలా త్రిపాఠి


మునుగోడు పీహెచ్‌సీలో మాట్లాడుతున్న కలెక్టర్

మునుగోడు : ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం ఆమె మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని అకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా రోజువారిగా ఆస్పత్రికివస్తున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఒకమారు ప్రభుత్వ హాస్టల్, పాఠశాలల విద్యార్థులకు విధిగా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే సమయంలో సిబ్బంది గైర్హాజరు కావొద్దన్నారు. ఆమె వెంట చండూరు ఆర్డీఓ శ్రీదేవి, తహసీల్దార్ ఎన్.నరేష్, ఎంపీడీఓ అమరేందర్‌రెడ్డి, వైద్య అధికారి నర్మద, మాధురి, సిబ్బంది ఉన్నారు.

అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

కేతేపల్లి: యూరియా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే లింగయ్య, బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎన్‌డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. కేతేపల్లిలోని పీఏసీఎస్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ కోట మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, కోట పుల్లయ్య, బొజ్జ సుందర్, బీరం జాన్‌రెడ్డి, కోట శ్రీనివాస్, ఎ.వెంకట్‌గౌడ్, మున్న అశోక్, కోట పూర్ణచందరావు, ఎం.పరుషయ్యగౌడ్, కిరణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి భవనం మార్చాలని ధర్నా

చండూరు : పట్టణంలోని ప్రాథమిక ఆస్పత్రిని సురక్షిత భవనంలోకి మార్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ నాయకులు ఆస్పత్రి వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డీఓ శ్రీదేవికి వినతిపత్రం ఇచ్చారు. బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, నాయకులు యాదగిరి, వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, సురేందర్‌రెడ్డి, శ్రీదర్, స్వామి, శంకర్,, ఓంకారం, శేఖర్, సాగర్, జీవన్, రవీందర్, వెంకట్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే యూరియా కొరత

కట్టంగూర్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే యూరియా కొరత ఏర్పడిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ అన్నారు. మంగళవారం కట్టంగూర్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద ఎరువుల పంపిణీని ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. చెరుకు వెంకటాద్రి, పాదూరి శశిపాల్‌రెడ్డి, మేకల రమేష్, తండు సోమయ్య, నిమ్మనగోటి శివ, పాశం సత్తిరెడ్డి, చొగోని శంకర్, చింతమల్ల శ్రీను, ఊట్కూరి నాగయ్య, వెంకట్, రవి ఉన్నారు.

యూరియా సరఫరా చేయాలని ఆందోళన

నల్లగొండ టౌన్: రైతులకు సకాలంలో యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన చేసి ధర్నా నిర్వహించారు. సీపీఐఎం కార్యాలయం నుంచి జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం వరకు పార్టీ శ్రేణులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి రావలసిన యూరియా కోటా తెప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, డి మల్లేష్, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, సయ్యద్ హాశం, చినపాక లక్ష్మీనారాయణ, వీరపల్లి వెంకటేశ్వర్లు, ఎండీ సలీం, పి నర్సిరెడ్డి, దండంపెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ టూటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లికి చెందిన జెర్రిపోతుల రాములు మృతి చెందాడు. మంగళవారం ఆయన మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు అందించారు.

మహిళలకు చీరలు పంపిణీ

నార్కట్‌పల్లి: చెర్వుగట్టు గ్రామంలో ఇటీవల కోలాటం భజన నేర్చుకున్న సుమారు 50 మంది మహిళలకు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బీఆర్ఎస్ నాయకుడు మేకల రాజిరెడ్డి, కమ్మంపాటి వెంకటయ్య ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేకల కరుణాకర్‌రెడ్డి, బాలం భిక్షం, మారుపాకల ప్రభాకర్‌రెడ్డి, దొడ్డి నర్సింహ, వంపు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మర్రిగూడ : ఎల్‌ఐసీ ఆఫ్ ఇండియా మాల్ శాటిలైట్ ఆఫీస్ బ్రాంచ్ బీఎంఎస్ అనుబంధ సంస్థ బ్లియాస్ నూతన కమిటీని మంగళవారం దేవరకొండలో జరిగిన బ్లియాస్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన షేక్ అబ్దుల్‌సలీం, కోశాధికారిగా శివన్నగూడెంకు చెందిన కుక్కల వెంకటేష్ ఎన్నికయ్యారు.

1న కలెక్టరేట్ ఎదుట ధర్నా

నల్లగొండ టౌన్: ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తు సెప్టెంబరు 1న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ నాగిళ్ల మురళి, సెక్రటరీ జనరల్ ఎం.శ్రీనివాస్, టీఎన్‌జీఓ కార్యదర్శి జె.శేఖర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ధర్నా అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు హైదరాబాద్‌లో జరిగే ధర్నాకు తరలిరావాలని పిలుపు నిచ్చారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి స్టేట్ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌కుమార్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సాగర్ల యాదయ్య, ఉయ్యాల యాదయ్య, జనపాల కుమార్, చిక్కుడు సందీప్, శ్రీదేవి, రూపని రమ్య, మర్రి రాముతోపాటు మరికొందరు ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మర్రిగూడ : కమ్మగూడ గ్రామంలో హిందూ శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ న్యాయవాది వినోద్ మంగళవారం మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులును కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో మృతిచెందిన వారికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న స్థలంలో కనీస సౌకర్యాలు లేక బంధువులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.

కనీస వేతనం ఇవ్వాలి

నల్లగొండ టౌన్: ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్, కేర్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ఏఐటీయూసీ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండలో జరిగిన యూనియన్ సమావేశంలో మాట్లాడారు.

సంక్షిప్త సమాచారం

రైస్ మిల్లుల్లో తనిఖీ

మర్రిగూడ: వర్కింగ్, ట్రేడింగ్‌తోపాటు ఏ మిల్లుల్లోనైనా ధాన్యం వివరాలు ఉండాలని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంతోపాటు దామెరబీమనపల్లిలోని రైస్ మిల్లుల్లో ఆయన తనిఖీ చేశారు.

ఫ్లెక్సీల తొలగింపు

నల్లగొండ టూటౌన్: పట్టణంలోని పెద్దగడియారం సెంటర్ నుంచి మర్రిగూడ బైపాస్ రోడ్డు వరకు డివైడర్ మధ్యలో ఉన్న వీధి దీపాల పోల్స్‌కు ఏర్పాటు చేసిన అడ్వర్‌టైజింగ్ బోర్డులు, ఫ్లెక్సీలను మంగళవారం మున్సిపల్ సిబ్బంది తొలగించారు. మున్సిపాలిటీ అనుమతి లేకుండా యాడ్ ఏజెన్సీ వారు అక్రమంగా ఏర్పాటు చేయడంతో మున్సిపల్ కమిషన్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ మున్సిపల్ సిబ్బందితో పోల్ ఏర్పాటు చేసిన బోర్డులు, ఫ్లెక్సీలను తొలగించారు.

కళాశాల బాలికలకు అవగాహన

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం స్టూడెంట్స్ ఫర్ డెవలప్‌మెంట్ (ఏబీవీపీ, ఎస్ఎఫ్‌డీ) ఆధ్వర్యంలో ఏకో ఫ్రెండ్లీ లైఫ్ స్టయిల్ అనే అంశంపై ఎస్ఎఫ్‌డీ తెలంగాణ ప్రాంత ప్రముఖ్ పోతరాజు స్వామి బాలికలకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ టి.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా జయంతి

రామగిరి(నల్లగొండ): మదర్ థెరిస్సా జయంతి వేడుకలను నల్లగొండ పట్టణంలోని నిర్మల్ హృదయ్ హోమ్‌లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో నల్లగొండ బాప్టిస్టు చర్చి అధ్యక్షుడు టిఎస్. క్రిస్టఫర్, పసల శౌరయ్య, రేఖల భద్రాది, కట్ట వెంకటరెడ్డి, డాక్టర్ ఏఏ ఖాన్, ఎంఏ జలీల్, ఎండీ దస్తగిరి, జానీ పాషా, పీజే జేమ్స్, జయప్రకాశ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రామగిరి(నల్లగొండ): ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నల్లగొండ డిపో అధ్యక్ష కార్యదర్శులు ఎం నరసింహయ్య ఎస్.కె గులాం రసూల్ కోరారు. ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) నల్లగొండ డిపో కమిటీ తరపున మంగళవారం డిపో మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు.

కేబుల్ వైర్ల తొలగింపు

నకిరేకల్ : పట్టణంలోని విద్యుత్ స్తంభాలకు ఉన్న అన్ని కేబుల్ వైర్లను తొలగించే కార్యక్రమాన్ని మంగళవారం విద్యుత్ శాఖ ఏడీఏ ఆర్.సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ ధర్మతేజ, లైన్‌మెన్లు గంగాధర వెంకన్న, రంజిత్ ఉన్నారు.

ముగిసిన స్కూల్ గేమ్స్

చిట్యాల: పెద్దకాపర్తి గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ మంగళవారం ముగిశాయి. విజేతలకు ఆ గ్రామానికి చెందిన ఎదుళ్ల రఘుపతిరెడ్డి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన బహుమతులను ఎంఈఓ పానుగోతు సైదానాయక్ అందజేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు.

ఐక్యంగా ఉండాలి

కనగల్: యాదవులు ఐక్యంగా ఉండాలని అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలుయాదవ్ కోరారు. మంగళవారం కనగల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లోదంగి గోవర్ధన్, సుధాకర్, నరసింహ, శివ, శ్యాంసుందర్, పరమేష్ పాల్గొన్నారు.